www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 16, జూలై 2024 పేజీలు: 04



# రైతు ప్రయోజనాలకు భరోసా..

- లోపాలు సరిదిద్దే కొత్త విధానం..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రైతు భరోసా పథకం విధివిధానాలపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- రైతు సంఘాల ప్రతినిధుల నిరసన




వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 15:

చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలు పరిరక్షించడంలో ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని, వారికి భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే డబ్బుల్లో ఒక పైసా కూడా వృధా పోకుండా అర్హులైన వారికి అందించే లక్ష్యంతో ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజాపాలనలో ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు జవాబుదారీ తనము ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సూచనల మేరకే రైతు భరోసా పథకం అమలుజేస్తామన్నారు. రైతు భరోసాపై మంత్రి వర్గ ఉప సంఘం అవసరమైన సూచనలు ప్రభుత్వానికి అందచేస్తుం దని స్పష్టం చేశారు. మీరిచ్చే సూచనలన్నింటినీ ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుం టుందని తేల్చి చెప్పారు. రైతు భరోసా పథకం అమలుకు సంబంధించిన తీరు తెన్నులపై ఉమ్మడి వరంగల్ జిల్లాలో సోమవారం వర్క్ షాప్‌ను హన్మకొండ మిగతా 2లో..



వివరాలు 02లో..

# ప్రమాణ స్వీకారానికి ఇదే ఆహ్వానంగా భావించండి

- మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్

# వనపర్తి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఐపీఎస్‌ల బదిలీలలో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసిన రక్షిత కే మూర్తిని హైదరాబాద్‌లోని సిటీ ఆర్మ్‌డ్ మిగతా 2లో..



## వనపర్తి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్

(మొదటిపేజీ తరువాయి..)

రిజర్వ్ డిసిపి గా బదిలీ చేయడంతో ఆమె స్థానంలో కరీంనగర్ జిల్లాకు చెందిన రావుల గిరిధర్ ను వనపర్తి జిల్లాఎస్పీగా బదిలీ చేసింది. గ్రూప్-1 ఆఫీసర్‌గా ఎంపికై గురజాల, బైంసా, డిఎస్పిగా సుల్తాన్ బజార్ ఏసిపి గజ్వేల్ ఏసిపి మహబూబాబాద్ ఓఎస్డిగా బాధ్యతలు చేప ట్టారు. ఆ తర్వాత తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో డైరెక్టర్‌గా రాచకొండ డీసీపీ ఎస్ఓటి రాచకొండ ఈస్ట్ జోన్ డిసిపి గా బాధ్యతలు చేపట్టారు. 2017లో ఐపీఎస్ గా కన్ఫర్డ్ అయిన తర్వాత వివిధ ప్రాంతాల్లో ఐపీఎస్ హెూదాలో విధులు చేపట్టి ఈ నెల 10న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాకు ఆయనను ఎస్పీగా కేటాయించారు. ఈ మేరకు సోమవారం ఇన్చార్జి అదనపు ఎస్పి తేజవత్ రామదాస్ నుండి పదవి బాధ్యతలు స్వీకరిం చి పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీ సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా తాను విధులు చెప్పారు. ప్రజలకు భద్రత కల్పించడంతోపాటు రక్షణనే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ భరోసా కలిగే విధంగా పోలీసింగ్ ఉంటుందని అన్నారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇదే ఆహ్వానంగా భావించండి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మార్కెట్ చైర్మన్ గా రేపు పదవి బాధ్యతలు చేపడుతుండడంతో ఇదే ఆహ్వానంగా భావించి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు తప్పక హాజరు కావాలని మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో సుమారు పదివేల మంది రైతులతో చేపట్టే పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా మంత్రితోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# రైతు ప్రయోజనాలకు భరోసా..

(మొదటిపేజీ తరువాయి..)

కలెక్టరేట్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. టిఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో సరైన పద్ధతి లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించిందని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లకు, సాగు యోగ్యం కానీ గుట్టలకు రైతు బంధు ఇచ్చిందన్నారు. వాటిని సరిదిద్ది, సక్రమంగా అమలు చేయడానికి తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం ముందుగా హామీ ఇచ్చిన మేరకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. రెండు లక్షలు రైతు రుణమాఫీ సైతం ఆగస్టు నుంచి అమలు చేస్తామని చెప్పారు.

రైతుల సూచనలను తీసుకొని అసెంబ్లీ సమావేశాల్లో చేర్చించి అందరికి న్యాయం చేసేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నిజమైన రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకం అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాకుంటే పథకంలో అనర్హులను ఏరువేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, జిల్లా అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పోలీసుల తీరుపై రైతు సంఘాల నిరసన..

రైతు భరోసా పథకంపై రైతులు రైతు సంఘాల అభిప్రాయాలు స్వీకరించేందుకు సోమవారం హనుమకొండ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా వర్క్ షాప్ కు పోలీసులు తమను రానివ్వకపోవడం పట్ల కొన్ని రైతు సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. రైతు సంఘాల పేరుతో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లు హాజరయ్యారని, నిజమైన రైతు సంఘాలు, రైతు ప్రతినిధులు ఈ సమావేశానికి తక్కువగా హాజరయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ అనుకూల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి తమకు అవసరమైన అభిప్రాయాలను మాత్రమే స్వీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మాత్రానికి సమావేశం ఎందుకు ఏర్పాటు చేయాలంటూ ప్రశ్నించారు. నిరసన తెలిపిన





వారిలో రైతు సంఘం ప్రతినిధులు హంసారెడ్డి, గోనె కుమారస్వామి, సావిత్రి, గడ్డం నాగార్జున, ఆల్ ఇండియా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు తదితరులున్నారు.




# ఎడతెరిపి లేని వర్షాలతో జిల్లా ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి



- ఇన్చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్ నుండి జిల్లా అధికారులతో పాటు వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ఎడతెరపి లేని వర్షాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పరిస్థితుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురిస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిథిలావస్థకు చేరుకొని ఉంటే ఎలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పెద్ద సమస్య ఉత్పన్నం అయితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ సురేష్ శెట్టికారును జహీరాబాద్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం





**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 15**

జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వర ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6 గంటలకు లింగాయత్ సమాజ్ జహీరాబాద్ ఆధ్వర్యంలో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ గా పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన మన ప్రియతమ నాయకుడు గౌరవనీయులు శ్రీ సురేష్ షెట్కార్ ను ఘనంగా సన్మానించడం జరిగినది. సురేష్ షెట్కార్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ పట్టణంలోని ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా అందరూ కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు జహీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడూ నేను నా యొక్క సేవ సహకారాలు అందిస్తానని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు. రాజశేఖర్ షెట్కార్, ప్రధాన కార్యదర్శి. ఆర్ సుభాష్, అక్కన్న బలగం, అధ్యక్షురాలు. మంజుల మడపతి, కార్యదర్శి. కౌలాన్ నిర్మల, మహిళవిభాగము. ఉల్లిగడ్డ పద్మజ, లింగాయత్ సమాజ యువజన విభాగము పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 15**

సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ లోని పాఠశాల యందు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింలు మరియు ప్రసన్న ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, గ్రామ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, ప్రీతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న విజయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది ప్రధానోపాధ్యాయురాలు జయంతి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు వారి తండ్రి నాగయ్య గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు శంకర్ ప్రీతి ఉపాధ్యాయులను సన్మానంతో ఆహ్వానించడం జరిగింది వీడ్కోలు పొందుతున్న ఉపాధ్యాయులకు సన్మానంతో వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా తోటకూర అజయ్ యాదవ్



**నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:**

టీ పీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ తనయుడు తోటకూర అజయ్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అవిశ్వాస తీర్మానంలో నెగ్గి బోడుప్పల్ మున్సిపాలిటీ నూతన మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు డిప్యూటీ మేయర్ గా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి అతిథులుగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, హాజరై నూతనంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తోటకూర అజయ్ యాదవ్ ని శాలువాతో పాటు పూల బోకెను అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ తోటకూర అజయ్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో బోడుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోసుకోలేదని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా బోడుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కౌడే పోచయ్య

**నేటి ఫోకస్ న్యూస్, పీర్జాదిగూడ:**

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ లో చేరిన పీర్జాదిగూడ 19 వ డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్య ను కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కౌడే పోచయ్య మాట్లాడుతూ తన డివిజన్ కు సంబంధించిన ముఖ్య నాయకులతో పాటు, ప్రజలందరి అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. తన సొంత గూటికి చేరుతున్నందుకు తనకు ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తన డివిజన్ అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారు

# అక్రమ అరెస్టులు సరికాదు

## –బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



నిరుద్యోగులు చేపట్టిన సచివాలయం ముట్టడి పిలుపులో భాగంగా పోలీసులు అరెస్టులు చేయడం సరికాదని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము అన్నారు. సోమవారం డీఎస్సీ అభ్యర్థులు చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడిని పురస్కరించుకొని పోలీసులు నిరుద్యోగులతో పాటు వివిధ పార్టీల నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం వలె నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా సాగదీత ధోరణి ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల పక్షాన బిజెపి ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మాజీ కౌన్సిలర్ సీతారాములు పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము రాయన్న సాగర్ జ్ఞానేశ్వర్ యాదవ్ గోవింద్ అరవింద్ శివ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

నేటి ఫోకస్ న్యూస్

మంగళవారం 16, జూలై 2024

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ను కలిసిన తెలంగాణ దండోరా నేతలు

**ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన మీసాల రామన్న.**


**పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించిన రాష్ట్ర కమిటీ సభ్యులు.**

**తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న.**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 15:**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరిగారి ప్రీతమ్, ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న, రాష్ట్ర కమిటీతో కలిసి నూతన చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. సోమవారం నాడు మాసబ్ ట్యాంక్ లోనీ, నగరిగారి ప్రీతమ్ ఛాంబర్, బెల్లయ్య నాయక్ ఛాంబర్ లో ఏపూరి సోమన్నతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... నగరిగారి ప్రీతమ్ గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా ఉండి ఎంతో మందికి సేవ చేసినా గొప్ప నాయకుడు అని, ఆ పదవికే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రీతమ్ భవిష్యత్తులో చట్టసభలకు వెళ్లాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఈదునూరి నాగమణి మాదిగ, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, రాష్ట్ర నాయకులు మీసాల ఎల్లేష్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి కుమార్, హాజరై నగరిగారి ప్రీతమ్ ను ఘనంగా సన్మానించారు.





## ప్రోటోకాల్ పాటించని జిహెచ్ఎంసి అధికారులపై చర్య తీసుకోండి

**మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరు సునీత**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 15:**

మెట్టుగూడ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో జిహెచ్ఎంసీ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంపై, మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరు సునీత, జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఫిర్యాదు చేశారు. బోనాల ఉత్సావాల్లో భాగంగా సికింద్రాబాద్ పరిధిలోని మెట్టుగూడ ఆలుగడ్డ బావి సమీపంలోని ముత్యాలమ్మ ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి పనులకు రూ.3 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే స్థానిక ప్రజాప్రతినిధికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహంతో ఆలయ మరమ్మత్తు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. విషయం తెలిసిన వెంటనే ముత్యాలమ్మ ఆలయం వద్దకు సంబంధిత అధికారులను పిలిపించి స్థానిక కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వకుండా ఎలా పనులను ప్రారంభిస్తారని అధికారుల తీరుపై మండిపడ్డారు. అదేవిధంగా ప్రోటోకాల్ పాటించడం కుండా అధికారులు అవలంబిస్తున్న తీరుపై జిహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ని కలిసి ఫిర్యాదు చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రోటోకాల్ పాటించేలా చూడాలని జోనల్ కమిషనర్ ను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్న సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడలేదు. కాంగ్రెస్ నేతలు ప్రజల ద్వారా ఎన్నుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు గౌరవాన్ని ఇవ్వకుండా వ్యవహరించడం సరికాదు అని అన్నారు.

# పిరమిల్ పరిశ్రమలో సిఐటియు ఘనవిజయం

**కార్మికుల పక్షాన నికరంగా పోరాడుతున్న సంఘం CITU**

**చుక్కా రాములుకి ఘన స్వాగతం– పూలతో సత్కారం**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్)**

**జూలై : 15**



సదాశివపేట పట్టణంలో స్వీట్లు పంచుకొని సంబరాలు– టపాకాయలు CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు %అత్బం ,ఎవీం% కార్మిక సంఘాలపై ఘన విజయం సాధించడం జరిగిందని CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు అన్నారు

సదాశివపేట పట్టణానికి వచ్చిన CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారిని పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది

జహీరాబాద్ దిగ్వల్ గ్రామంలో ఉన్న పిరమిల్ పరిశ్రమలో INTUS ,HmS సంఘంపై CITU సంఘం విజయం సాధించడం వలన సదాశివపేట పట్టణంలో స్వీట్లు పంచుకుంటూ టపాకాయలు కాల్చడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటి రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు మాట్లాడుతూ CITU కార్మికుల సంక్షేమ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. ఈ జిల్లాలో అనేక పరిశ్రమలలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలు చేస్తూ %ఎబ్‌బ%నాయకత్వాన జరుగుతుందన్నారు , పిరమిల్ పరిశ్రమలో కార్మికులు సిఐటిని గెలిపించడం అభినందనీయం అన్నారు. పాలకవర్గాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ చర్యల కోసం కార్మికుల జీవన అభివృద్ధి కోసం పిరమిల్ కంపెనీలో చారిత్రాత్మక వేతన ఒప్పందం కోసం వారి ఉద్యోగ భద్రత కోసం సిఐటి సంఘం నాయకత్వం పని చేస్తుంది అన్నారు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు %దీ%మల్లేశం సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సిఐటియు నాయకులు నర్సింలు, రాజయ్య మల్లేశం వేణుగోపాల్ శ్రీనివాస్ జనార్ధన్ మహేందర్ రెడ్డి గౌస్ విజయ్ చందర్ లింగం రాజు తదితరులు పాల్గొన్నారు